క్లుప్తంగా

ఉద్యోగులు అంకితభావంతో పనిచేయాలి

విద్యుత్ ఎస్ఈ గంగాధర్

జమ్మికుంట: విద్యుత్ ఉద్యోగులు అంకిత భావంతో పనిచేయాలని ఎస్ఈ గంగాధర్ సూచించారు. శుక్రవారం పట్టణంలో సబ్ డివిజన్ పరిధిలో విద్యుత్ ఉద్యోగులు, సిబ్బంది పని తీరుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ... వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించాలని, మర్యాదగా మెలగాలని, సకాలంలో బిల్లులు వసూల్ చేయాలన్నారు. కార్యక్రమంలో డీఈఈ లక్ష్మారెడ్డి, ఏడీఈ రాజేందర్, ఏఈలు, లైన్‌మెన్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికలు పకడ్బందీగా నిర్వహిద్దాం



మాట్లాడుతున్న పోలీస్ అధికారి

గంగాధర: రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎటువంటి లోటుపాట్లు జరగకుండా పకడ్బందీగా నిర్వహిద్దామని చొప్పదండి నియోజకవర్గ ఎన్నికల అధికారి ప్రఫుల్‌దేశాయి సూచించారు. మండలంలోని మధురానగర్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం నియోజకవర్గంలోని పోలీస్‌శాఖ, తహసీల్దార్లు, ఎంపీడీవోలు ఇతర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

బీఎల్‌వోలతో సమావేశం



మాట్లాడుతున్న తహసీల్దార్ రజని

జమ్మికుంట: పోస్టల్ బ్యాలెట్ కోసం 80 ఏళ్లు దాటిన వృద్ధులు, సర్వీస్, వికలాంగ ఓటర్లకు వివరాల వారీగా 12 డీ ఫారం పంపిణీ చేయాలని తహసీల్దార్ రజని అన్నారు. తహసీల్ కార్యాలయంలో బీఎల్‌వోలతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఫారం తీసుకున్నవారు ఇంటి వద్ద, లేదా పోలింగ్ కేంద్రంలో మాత్రమే ఓటు వేసేలా ఓటర్లకు తెలపాలని వివరించారు. పోలింగ్ సమయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా లిస్ట్ సరిచేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐలు సంతోష్‌కుమార్, కార్యాలయం సిబ్బంది రాజేందర్, స్వామి, నవీన్, ఖాజిమ్, రాజు, రమేశ్, సబిత, తదితరులు పాల్గొన్నారు.

పనుల నిలిపివేతపై కలెక్టరేట్‌లో ఫిర్యాదు

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని చెల్పూర్ సర్పంచ్ నేరెళ్ల మహేందర్‌గౌడ్ శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. గ్రామంలో సీడీపీ, ఏసీడీపీ, ఈజీఎస్ కింద మంజూరైన పనులను మొదలు పెడితే హుజూరాబాద్ ఏఈ ఎలక్షన్ కోడ్‌ను సాకుగా చూపి పనులు ఆపివేస్తున్నారని పేర్కొన్నారు. పక్క గ్రామంలో ఎలక్షన్ కోడ్ ఉన్నప్పటికీ దగ్గరుండి పనులు చేయిస్తున్నారని, చేసినా పనులకు ఎంబీ చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. దళిత కాలనీల్లో చేపట్టే రోడ్డు పనులు ఆపేశారని, వెంటనే అనుమతులు వచ్చేలా చూడాలని ఫిర్యాదులో కోరారు.

రెచ్చగొట్టే పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు

గన్నేరువరం: అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ సామాజిక మాధ్యమాల్లో వ్యక్తులు, పార్టీలపై రెచ్చగొట్టే, కించపరిచే, అవమానపరిచే విధంగా పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని గన్నేరువరం ఎస్ఐ చందా నరసింహారావు హెచ్చరించారు. శుక్రవారం పోలీస్‌స్టేషన్‌లో మాట్లాడారు. గ్రూపు అడ్మిన్లు సభ్యుల గురించి తెలుసుకోవాలి, పైవిధమైన చర్యలకు పాల్పడే వారిని గ్రూపు నుంచి తొలగించాలని లేదంటే వారి చర్యలకు అడ్మిన్ బాధ్యత వహించాల్సి వస్తుందని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తామని, తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేస్తామన్నారు. వీరిపై ప్రత్యేక నిఘా ఉంటుందన్నారు.

డాక్టర్లకు సన్మానం



సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

గన్నేరువరం: లయన్స్ క్లబ్ ఆఫ్ గన్నేరువరం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆక్యుప్రెషర్ అండ్ మ్యాగ్నెటిక్ చికిత్స కేంద్రం వారం రోజులపాటు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్లు వైష్ణవ్, సురేందర్, మహేందర్‌ను లయన్స్ క్లబ్ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో జోన్ చైర్మన్ బొద్దు సునీల్, అధ్యక్షుడు కొండల్ రెడ్డి, బూర శ్రీను, బూర రామకృష్ణ, తెల్ల భాస్కర్ పాల్గొన్నారు.



రామడుగు మండలం రుద్రారం పాఠశాలలో...



గంగాధర: మధురానగర్‌లో బతుకమ్మ వేడుకలు

ముందస్తు బతుకమ్మ వేడుకలు

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని తుమ్మనపల్లి శివారులోని ఏకశిలా పాఠశాలలో శుక్రవారం ముందస్తు బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. పాఠశాల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతిరెడ్డి బతుకమ్మ పండుగ విశిష్టత విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు బతుకమ్మ వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. కోలాటం, నృత్యాలు, ఆటపాటలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ దినేష్‌రెడ్డి, ప్రిన్సిపల్ బి.లక్ష్మణ్, వైస్ ప్రిన్సిపాల్ కిరణ్మయి, టీచర్లు, పాల్గొన్నారు. సింగాపూర్ గ్రామంలోని వీఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు నిర్వహించామని కళాశాల ప్రిన్సిపాల్ హనుమకుమార్ తెలిపారు. విద్యార్థినులు సాంప్రదాయ దుస్తులు ధరించి, రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి పాటలు పాడుతూ వేడుకలు జరుపుకున్నారు.

గంగాధర: మండలంలోని బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. మధురానగర్ సాయివిన్నర్స్, సురభి కాన్వెంట్ హై స్కూల్, గట్టుభూత్కూర్ సాయి విద్యా నికేతన్, లక్ష్మీదేవిపల్లి నరేంద్ర విద్యాలయంలో విద్యార్థులు, మహిళా ఉపాధ్యాయులు రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి ఆడిపాడారు. దసరా, సద్దుల బతుకమ్మ ప్రాధాన్యత గూర్చి విద్యార్థులకు వివరించారు. పాఠశాలల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

రామడుగు మండలంలోని రుద్రారం గ్రామంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. బాలికలు సంప్రదాయ దుస్తులు ధరించి రంగు రంగుల పూలతో బతుకమ్మ పేర్చి ఆడిపాడారు.

గన్నేరువరం: మండల కేంద్రంలోని విజ్ఞాన్ కాన్వెంట్ స్కూల్‌లో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. బతుకమ్మ పేర్చి ఆడిపాడారు. విద్యార్థినుల కోలాటం ఆకట్టుకుంది. స్కూల్ కరస్పాండెంట్ వెంకటేశ్వర్, ప్రిన్సిపాల్ భాను చైతన్య, టీచర్లు సంతోష్‌కుమార్, నామ్‌దేవ్, లతా, మమత, శ్వేత, వర్షిత, శిరీష పాల్గొన్నారు.



సింగాపూర్ గ్రామంలోని వీఎస్ఆర్ కళాశాలలో..



గన్నేరువరంలో...



గంగాధర: గట్టుభూత్కూర్‌లో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు



తుమ్మనపల్లి ఏకశిలా పాఠశాల ఆవరణలో..

ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వండి

ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి

జమ్మికుంట: ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇవ్వండి, అభివృద్ధి చేసి చూపిస్తానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి మండలంలోని మాచనపల్లి, పెద్దంపల్లి, జగ్గయ్యపల్లి, మడిపల్లి, అంకుశాపూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సమస్యలను పరిష్కారిస్తా, అర్హులకు సంక్షేమ పథకాలు, మంజూరు చేయిస్తానన్నారు. హు జూరాబాద్ ఎమ్మెల్యేగా అసెంబ్లీకి పంపండి, మీ బిడ్డగా ఆదరించాలని కోరారు. అనంతరం ము న్సిపల్ పరిధి కొత్తపల్లిలో బొడ్డెమ్మ నిమజ్జనంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు, వైస్ చైర్మన్ స్వప్న, కౌన్సిలర్లు, సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.



వీణవంక: పాడి కౌశిక్‌రెడ్డితో మహిళలు

కెప్టెన్ లక్ష్మీకాంతారావును కలిసిన కౌశిక్‌రెడ్డి

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని సింగాపూర్ గ్రామంలో రాజ్యసభ మాజీ సభ్యుడు, కెప్టెన్ లక్ష్మీకాంతారావును శుక్రవారం పాడి కౌశిక్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ప్రభుత్వ పథకాల ప్రచారం, పార్టీ విజయ సాధన విషయాలు, ఇతర అంశాలపై చర్చించారు. గెలుపుకోసం నాయకులు, కార్యకర్తలను సమన్వయంతో ముందుకుతీసుకెళ్లాలని సూచించారు.

బతుకమ్మ చీరలతో స్వాగతం

వీణవంక: మండలంలోని హిమ్మత్‌నగర్ గ్రామంలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం పాడి కౌశిక్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎంపీటీసీ నల్ల మమతతో పాటు పలువురు మహిళలు బతుకమ్మ చీరలు ధరించి కౌశిక్‌రెడ్డికి స్వాగతం పలికారు. ఈసందర్భంగా కౌశిక్‌రెడ్డి వారిని అభినందించారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత బతుకమ్మకు ప్రత్యేక గుర్తింపు వచ్చిందని, మహిళలకు పండుగ కానుకగా సీఎం కేసీఆర్ చీరలు అందించారని గుర్తుచేశారు. సమావేశంలో మహిళలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

హెలీప్యాడ్‌ను పరిశీలించిన ఏసీపీ

జమ్మికుంట: పట్టణంలోని కళాశాల మైదానం, నాయినిచెరువు వద్ద శుక్రవారం హుజూరాబాద్ డివిజన్ ఏసీపీ జీవన్‌రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు హెలిప్యాడ్‌ను పరిశీలించారు. ఈ నెల 16న జమ్మికుంటలో పార్టీ బహిరంగ సభకు కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ హాజరవుతారని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో సీఐ బార్పటి రమేశ్, నాయకులు ఎర్రబెల్లి సంతప్‌రావు, మాడ గౌతంరెడ్డి, సింగిరెడ్డి తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.



స్థలాన్ని పరిశీలిస్తున్న ఏసీపీ, బీజేపీ నాయకులు

పథకాలపై అవగాహన కల్పించాలి

గంగాధర: పోస్టల్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి భాగస్వామ్యం చేయాలని కరీంనగర్ నార్త్ డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ చంద్రమోహన్ సిబ్బందికి సూచించారు. శుక్రవారం సాయంత్రం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో తపాలా వారోత్సవాలు, తపాలా సేవలపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తపాలాశాఖ ప్రవేశపెడుతున్న ప్రతి పథకం ప్రజలకు వివరించాలన్నారు. సమావేశంలో సీఎల్ఐ డీవో వి.దిలీప్, గంగాధర, రామడుగు, కొత్తపల్లి సబ్ పోస్ట్‌మాస్టర్లు ప్రవీణ్‌కుమార్, అజ్మత్‌అలీ, మహేశ్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అధికారులు

అధికార పార్టీ కార్యకర్తలకే 'గృహలక్ష్మి'



ముత్తారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న మహిళలు

శంకరపట్నం: అధికార పార్టీకి చెందిన కార్యకర్తలకే గృహలక్ష్మి పథకం మంజూరు చేశారని మండలంలోని ముత్తారం గ్రామ పంచాయతీ ఎదుట మహిళలు శుక్రవారం ఆందోళన చేశారు. ఇళ్లులేని, పూరిగుడిసెలున్న పేదలకు కాకుండా బిల్డింగులున్న వారికే గృహలక్ష్మి ప్రొసీడింగ్‌లు పంపిణీ చేశారని కార్యదర్శిని నిలదీశారు. గ్రామంలో పేదలకు అన్యాయం జరిగిందని సర్పంచ్‌ను అడిగినందుకు సర్పంచ్ భర్త రాజయ్య దుర్భాష లాడాడని మహిళలు కంటతడి పెట్టుకున్నారు. సర్పంచ్ భర్త ఒక్కొక్కరి వద్ద రూ.20వేలు తీసుకుని గృహలక్ష్మి మంజూరు చేశారని ఆరోపించారు. పేదలకు అన్యాయం జరిగిందని కార్యదర్శిని నిలదీయడంతో 200మంది జాబితా తయారుచేసి అధికారులకు అందించానని కార్యదర్శి దేవిక వివరించారు. రాజకీయ నాయకుల ప్రమేయంతోనే ముత్తారం గ్రామంలో గృహలక్ష్మి పథకం లబ్ధిదారుల ఎంపిక జరిగిందని కార్యదర్శి తెలిపారు. పంపిణీ చేసిన ప్రొసీడింగ్స్ రద్దుచేయాలని మహిళలు డిమాండ్ చేశారు. లబ్ధిదారుల ఎంపికపై కలెక్టర్ విచారణ చేపట్టాలని కోరారు.

సమస్యలపై సంఘటితంగా పోరాడాలి



కురుమ సంఘం కమిటీ నాయకులు

గంగాధర: కురుమ కులస్తుల సమస్యలపై సంఘటితంగా పోరాటం చేయాలని కురుమ సంఘం చొప్పదండి నియోజకవర్గ కన్వీనర్ ఒగ్గు మల్లేశం పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో శుక్రవారం నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సంఘం కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఒగ్గు మల్లేశం, గౌరవ అధ్యక్షుడిగా కడారి ఐలయ్య, పాధ్యక్షులుగా సంభలక్ష్మిరాజం, కడారి మల్లేశం, ప్రధాన కార్యదర్శిగా కోరె గట్టయ్య, సంయుక్త కార్యదర్శిగా పల్లె మల్లిక్, బైరి బీరయ్య, సహాయ కార్యదర్శిగా కడారి వీరమల్లు, కోశాధికారిగా దానె ఓదెలు, సలహాదారులుగా ఏనుగులు కనకయ్య, ఎలుకపల్లి లచ్చయ్య, బుచ్చిలింగం, దయ్యాల మహేశ్ ఎన్నికయ్యారు.

సీఏ పూర్తి చేసినవారికి ఉజ్వల భవిష్యత్



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ డాక్టర్ రాజశేఖర్

జమ్మికుంట: చార్టెడ్ అకౌంటెంట్(సీఏ)పూర్తిచేసిన వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ప్రభుత్వ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజశేఖర్ అన్నారు. శుక్రవారం కళాశాలలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ కామర్స్, కెరీర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చార్టెడ్ అకౌంటెంట్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్, చార్టెడ్ అకౌంటెంట్ ఆఫ్ ఇండియా కరీంనగర్‌శాఖ ప్రతినిధి కల్పన మాట్లాడారు. దేశంలో సీఏల కొరత ఉందని, కోర్సు చేసిన వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. కోర్సు కాల వ్యవధి, ఖర్చులు, పూర్తి చేసిన తర్వాత కెరీర్‌పై విషయాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో కామర్స్ డిపార్ట్‌మెంట్ అధ్యాపకులు బలుగూరి మహేందర్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ శ్రీనివాస్‌రెడ్డి, లైబ్రేరియన్ బీమారావు, అధ్యాపకులు ఈశ్వరయ్య, స్వరూప రాణి, ప్రశాంత్, టి.ఎస్.కె.సి మెంటర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఎన్నికల ముచ్చట్లు

బీఆర్ఎస్‌లో చేరిక

శంకరపట్నం: మండలంలోని గద్దపాక గ్రామానికి చెందిన పలువురు యువకులు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ఎంపీపీ రమేశ్, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురు...



నగదు అందజేస్తున్న నరేశ్

శంకరపట్నం: మండలంలోని కాచాపూర్ మాజీ సర్పంచ్ గట్టు తిరుపతిగౌడ్‌తో పాటు బీఆర్ఎస్‌కు చెందిన పలువురు నాయకులు డీసీసీ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్‌లో చేరారు. మాజీసర్పంచ్, నాయకులు మల్లారెడ్డి, మధుకర్‌రెడ్డితో పాటు పలువురికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను గడగడపకూ ప్రచారం చేశారు. పార్టీ అధికారంలోకి రాగానే పథకాలను అమలుచేస్తామని భరోసా ఇచ్చారు. మాజీ జెడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బసవయ్య, పద్మ, మల్లారెడ్డి, జహంగీర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్‌కు రూ.5వేలు అందజేత

ఎమ్మెల్యేగా నామినేషన్ వేసేందుకు డీసీసీ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణకు కాచాపూర్ గ్రామానికి చెందిన నరేశ్ అనే యువకుడు రూ.5 వేలు అందించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే విద్యార్థులు, పేదలెచ రైతుల బతుకులు మారుతాయని యువకుడు పేర్కొన్నాడు.

రెవెల్లిలో గడపగడపకూ కాంగ్రెస్

చొప్పదండి: మండలంలోని రెవెల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ చొప్పదండి నియోజకవర్గ ఇన్‌చార్జి మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో గడప గడపకూ కాంగ్రెస్ నిర్వహించారు. అనంతరం పలువురికి కండువాలు కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ గ్యారెంటీ హామీలను అమలు చేస్తామని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి, ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, ముద్దం తిరుపతిగౌడ్, కర్ర సత్యప్రసన్నా రెడ్డి, కొట్టె అశోక్, పెరుమాండ్ల గంగయ్యగౌడ్ పాల్గొన్నారు.

'ఈటలను ఓడిస్తాం'



మాట్లాడుతున్న నాయకులు

హుజూరాబాద్: ఎమ్మెల్యేగా పోటీ చేసే రెండు నియోజకవర్గాల్లో ఈటల రాజేందర్‌ను ఓడిస్తామని ఈటల బాధిత దళిత సంఘం నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. హుజూరాబాద్, గజ్వేల్ నియోజకవర్గాల్లో పోటీ చేసే ఈటల అక్రమాలను ప్రజలకు తెలియజేస్తామన్నారు. ఎన్నికల వేళ ప్రజలను మోసం చేస్తున్నారని, హుజూరాబాద్ ప్రజల ఆత్మగౌరవం అంటూ ఢిల్లీలో రాజకీయ మనుగడ కోసం పోరాడుతున్నారని పేర్కొన్నారు. సమావేశంలో నాయకులు తిప్పారపు సంపత్, మేకల సుధాకర్, నమిండ్ల రాజేశ్వర్, కదిరె రమేష్, దా ట్ల ప్రవీణ్, చల్లూరి రాహుల్ ఉన్నారు.

వైఎస్సార్‌టీపీ టికెట్‌కు దరఖాస్తు

చొప్పదండి: చొప్పదండి నియోజకవర్గ వైఎస్సార్‌టీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించాలని పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిలారెడ్డికి టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నట్లు పార్టీ సీనియర్ నాయకుడు తడగొండ సత్యరాజ్‌వర్మ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ పోటీ చేయడంపై హర్షం వ్యక్తం చేశారు.

ఘనంగా ఫ్రెషర్స్ డే

జమ్మికుంట: పట్టణంలో విజ్డమ్ జూనియర్ కళాశాల చైర్మన్ రవీందర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాలలో చదివి ప్రముఖ వైద్యులుగా ఎదిగిన డాక్టర్ ముషం సురేశ్(ఆర్థో), కట్కూరి దేవేందర్ రెడ్డి (పిల్లల వైద్య నిపుణులు), కానిస్టేబుల్‌గా ఎంపికైన గౌస్‌పాషా, సల్మాన్‌పాషా, సాయికృష్ణను యాజమాన్యం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కళాశాల చదువు భవిష్యత్‌కు ఎంతో దోహదపడిందన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో వైస్ చైర్మన్ ప్రభాకర్, ప్రిన్సిపల్ విజేందర్‌రెడ్డి, కరస్పాండెంట్ మల్లారెడ్డి, డైరెక్టర్స్ శ్రీనివాస్‌రెడ్డి, రాజేందర్, అధ్యాపకులు, పాల్గొన్నారు.



సురేశ్‌ను సన్మానిస్తున్న కళాశాల యాజమాన్యం



బతుకమ్మ సందడి

హుజూరాబాద్: పట్టణంలోని సూపర్‌బజార్ రోడ్డు, అంబేద్కర్ చౌక్, జమ్మికుంట రోడ్డులో శుక్రవారం బతుకమ్మ సందడి నెలకొంది. పండుగకు సంబంధించి పూల అమ్మకాలు జోరుగా సాగాయి. వివిధ గ్రామాలకు చెందినవారు చౌరస్తాల సమీపంలో పూలు విక్రయించారు.